RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 125 | జూన్ 04 గురువారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 125 | JUN 04 Thursay 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


బెట్టింగ్‌లకు రాజ్యాంగా రక్షణ ఉండదు 2

## భూములకు మాత్రమే
# సరిహద్దులు

- తెలంగాణాలోని నాఇంటికి పోవద్ద
- ఏపీ డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి జనసంఘర్షణ**

అమరావతి: "హైదరాబాద్‌లో నా ఇల్లు ఉంది.. నా ఇంటికి కూడా నేను వెళ్లకూడదా?" అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతిలో మీడియాతో మాట్లాడిన సందర్భంగా తెలంగాణలో తన పర్యటనపై వస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ జనసేన నాయకులు, కార్యకర్తల కోరిక మేరకే తాను అక్కడికి వెళ్లానని, అయితే విభజన జరిగి పుష్కర కాలం (12 ఏళ్లు) గడుస్తున్నా.. తనపై ఇంకా ఇంత ద్వేషాన్ని చూపించడం ఊహించలేకపోయానని వాపోయారు. తాను ఎప్పుడూ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి తప్పుగా మాట్లాడలేదని, తెలంగాణ ముమ్మాటికీ అక్కడి భూమి పుత్రులదేనని ఆయన స్పష్టం చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

# జర్మనీతో కీలక ఒప్పందం

**టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాలలో పరస్పర సహకారం**



**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణ రాష్ట్రానికి మరియు జర్మనీలోని తురింగియా రాష్ట్రానికి మధ్య బుధవారం ఒక కీలక ఒప్పందం కుదిరింది. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాలలో పరస్పర సహకారం కోసం ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. జర్మనీ తురింగియా రాష్ట్ర ముఖ్యమంత్రి మారియో వోయిట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ భేటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో వస్తున్న మార్పులను ప్రస్తావించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో సాంప్రదాయ ఉద్యోగాల స్థానంలో కొత్త అవకాశాలు వస్తున్నాయని, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ', అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు , పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధనా విధానాలను ఆధునీకరించేందుకు తురింగియా రాష్ట్ర సాంకేతిక సహకారం అందించాలని కోరారు. సీఎం రేవంత్ ప్రతిపాదనలపై తురింగియా సీఎం మారియో వోయిట్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇచ్చేందుకు తమ దేశ పరిశ్రమలు, విద్యాసంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా ఇప్పటికే సాగుతున్న జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలను ఆయన అభినందించారు. అలాగే, సెమీకండక్టర్ రంగానికి చెందిన జర్మన్ కంపెనీల ప్రత్యేక బృందాన్ని త్వరలోనే తెలంగాణకు పంపుతామని, ఇక్కడి అనుకూలతలను పరిశీలించి పెట్టుబడులపై చర్చిస్తామని మారియో వోయిట్ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు.. ఇప్పటికే హైదరాబాద్ పలు అంతర్జాతీయ సెమీకండక్టర్ కంపెనీలకు నిలయంగా ఉందని, త్వరలోనే తయారీ

➤ మిగతా 2వ పేజిలో..

## దేశ రాజధానిలో ఘోర అగ్ని ప్రమాదం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. దక్షిణ ఢిల్లీలోని మల్వియా నగర్, హౌజ్ రాణీ పరిధిలో ఉన్న ఒక ఐదంతస్తుల భవనంలో బుధవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' నడుస్తుండగా, పై అంతస్తుల్లో 'ఫ్లరిష్ స్టే' పేరిట హోటల్ నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భవనానికి ఒకే ఒక రాకపోకల మార్గం

➤ మిగతా 2వ పేజిలో..

## రేపటి నుంచి సవరించిన
# భూముల విలువలు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్ జనసంఘర్షణ :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్ల సవరించిన మార్కెట్ విలువలు ఈ నెల (జూన్) 5వ తేదీ నుండి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు మార్కెట్ విలువల సవరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. క్షేత్రస్థాయి అధ్యయనం, ఓపెన్ మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్ల ధోరణి మరియు భూములకు ఉన్న డిమాండ్‌ను శాస్త్రీయంగా పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆలోచనల ప్రకారం, ప్రముఖ ఆర్థిక నిపుణుడు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదికను, ఉన్నతాధికారుల సలహాలను పరిగణనలోకి

➤ మిగతా 2వ పేజిలో..

## 24 గంటల్లో కేరళాకు రుతు పవనాలు



**విశాఖపట్నం జనసంఘర్షణ :**

దేశవ్యాప్తంగా ఎంతగానో ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాల రాకపై వాతావరణ శాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. రాబోయే 24 గంటల్లో ఇవి కేరళ తీరాన్ని తాకనున్నాయని, ఆ తర్వాత క్రమంగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాయని

➤ మిగతా 2వ పేజిలో..

## భారత్‌కు ఎస్-400 'సుదర్శన్' సుదీర్ఘ
# శ్రేణి ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్



**న్యూఢిల్లీ ప్రజాహోరు :**

భారత గగనతల రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తూ రష్యా నుంచి ఎస్-400 'సుదర్శన్' సుదీర్ఘ శ్రేణి ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ నాల్గవ స్క్వాడ్రన్ భారత్‌కు చేరుకుంది. ఈ అత్యాధునిక రక్షణ సామాగ్రి రష్యా నుంచి నౌక మార్గంలో కొద్దిరోజుల క్రితమే దేశానికి చేరుకుందని, త్వరలోనే దీనిని ఆపరేషన్ ఏరియాలో మోహరించనున్నట్లు రక్షణ శాఖ వర్గాలు బుధవారం వెల్లడించాయి.

➤ మిగతా 2వ పేజిలో..

# రేపటి నుంచి సవరించిన భూముల విలువలు

**మొదటిపేజీ తరువాయి..** తీసుకుని ఈ హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేశారు.రాష్ట్రంలోని మొత్తం 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఈ మార్కెట్ విలువల సవరణ జరిగింది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ , రీజినల్ రింగ్ రోడ్, పారిశ్రామిక అభివృద్ధి కారిడార్లు, కొత్త రహదారుల విస్తరణ జరిగిన ప్రాంతాలలో మౌలిక వసతులు పెరగడంతో భూముల విలువలు గణనీయంగా పెరిగాయి. గతంలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల విలువల్లో ఉన్న అంతస్తుల వారీ అసమానతలను తొలగిస్తూ, కొన్ని ప్రాంతాల్లో అన్ని అంతస్తుల ఫ్లాట్లకు ఒకే మార్కెట్ విలువను వర్తింపజేయాలని నిర్ణయించారు. అలాగే హెచ్‌ఎండీఏ, కార్పొరేషన్లు మరియు ఇతర ప్రాంతాల పరిధిలోని భూములకు కనీస ప్రాథమిక మార్కెట్ రేట్లను ఖరారు చేశారు. 2021 తర్వాత నిర్మాణ వ్యయాలు, కూలీల ఖర్చులు మరియు సామాగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో ఆర్సీసీ, నాన్-ఆర్సీసీ నిర్మాణాల రేట్లను కూడా ప్రభుత్వం సవరించింది. అయితే ఇప్పటికే మార్కెట్ రేట్ల కంటే ప్రభుత్వ విలువలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ధరల పెంపు ప్రతిపాదనలు చేపట్టలేదు.

ఈ సవరణల గురించి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021-22లో ఎలాంటి క్షేత్రస్థాయి అధ్యయనం లేకుండా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండుసార్లు అశాస్త్రీయంగా ధరలు పెంచిందని విమర్శించారు. దీనివల్ల వాస్తవ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ విలువలకు మధ్య భారీ అంతరం ఏర్పడి భూ లావాదేవీల్లో అనేక సమస్యలు వచ్చాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల కమిటీల ద్వారా సమగ్ర సమీక్ష జరిపి ఈ మార్పులు చేసిందని చెప్పారు. భూ లావాదేవీల్లో పారదర్శకతను పెంచడం, మార్కెట్ ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను స్థిరీకరించడమే ఈ నిర్ణయం యొక్క ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అత్యంత పారదర్శకంగా ఈ సవరణలు అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు.

# జర్మనీతో కీలక ఒప్పందం

**మొదటిపేజీ తరువాయి..** రంగంలోనూ రాష్ట్రం ముందంజ వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జర్మనీ ప్రతినిధి బృందం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల విధానాలను ప్రత్యేకంగా ప్రశంసించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 'తెలంగాణ రైజింగ్ - 2047' విజన్‌పై తురింగియా సీఎం ప్రశంసల వర్షం కురిపించారు. భారతదేశంలో అభివృద్ధి, ఆవిష్కరణలకు తెలంగాణ కేంద్రబిందువుగా మారిందని అభివర్ణించారు. ఇండో-జర్మన్ సంబంధాలలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉందని, ఇంతటి వేగవంతమైన వృద్ధి సాధిస్తున్న రాష్ట్రంతో భాగస్వామ్యం కావడం తమకు ఎంతో గర్వకారణమని మారియో వోయిట్ పేర్కొన్నారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా ఈ ఒప్పందం ఒక మైలురాయిగా నిలవనుంది.

## పండు మాస్టర్‌కు ప్రమాదం లేదన్న వైద్యులు

**విశాఖ ఆస్పత్రిలో కాళ్లకు శస్త్ర చికిత్సలు**

**రోడ్డు ప్రమాదంలో కాళ్లకు తీవ్ర గాయాలు**

**విశాఖపట్టణం,** ప్రఖ్యాత డ్యాన్స్ షో 'ఢీ' ద్వారా తెలుగు ప్రేక్షకులకు ఎంతో చేరువైన ప్రముఖ కొరియోగ్రాఫర్, డ్యాన్సర్ పండు మాస్టర్ విశాఖపట్నంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు తాజాగా హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. వైద్యులు వెల్లడించిన వివరాల ప్రకారం ప్రమాదంలో పండు మాస్టర్ రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ముఖ్యంగా హిప్ జాయింట్ డిస్‌లొకేట్ కావడంతో పాటు మోకాళ్ల కింద భాగంలోని ఎముకలు, జాయింట్లు దెబ్బతిన్నట్లు తెలిపారు. అన్ని వైద్య పరీక్షలు పూర్తిచేసిన అనంతరం ఒక సర్జరీ విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. హిప్ జాయింట్‌కు సంబంధించిన సమస్యను తొలి ఆపరేషన్ ద్వారా పరిష్కరించామని, మిగిలిన గాయాలకు సంబంధించి మరికొన్ని శస్త్రచికిత్సలు చేయాల్సి ఉందని డాక్టర్లు తెలిపారు. ప్రమాద సమయంలో తలకు కూడా గాయం అయినప్పటికీ ప్రస్తుతం ఎలాంటి ప్రాణాపాయ పరిస్థితి లేదని స్పష్టం చేశారు. పండు మాస్టర్ అభిమానులను ఎక్కువగా ఆందోళనకు గురిచేసిన అంశం ఆయన భవిష్యత్తులో మళ్లీ డ్యాన్స్ చేయగలరా అనే ప్రశ్న. దీనిపై వైద్యులు సానుకూల సమాచారం ఇచ్చారు. అవసరమైన శస్త్రచికిత్సలు పూర్తయిన తర్వాత కనీసం ఆరు నెలల పాటు విశ్రాంతి తీసుకుంటే పూర్తిగా కోలుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడిన అనంతరం తిరిగి తన డ్యాన్స్ కెరీర్‌ను కొనసాగించవచ్చని, ప్రస్తుతం అందుకు ఎలాంటి ప్రమాద సూచనలు కనిపించడం లేదని వైద్యులు వెల్లడించారు. ఈ సమాచారం అభిమానులకు కొంత ఊరటనిచ్చింది. మంగళవారం పండు మాస్టర్ తన బృందంతో కలిసి విశాఖ జిల్లా తగరపువలసలో నిర్వహించిన అమ్మవారి ఉత్సవాల్లో ప్రత్యేక డ్యాన్స్ ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమం ముగిసిన అనంతరం తిరిగి ప్రయాణం చేస్తుండగా ఆనందపురం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణం మధ్యలో టీమ్‌లోని ఒక డ్యాన్సర్ అస్వస్థతకు గురికావడంతో వాహనాన్ని రోడ్డుపక్కన ఆపారు. ఆ సమయంలో పండు మాస్టర్ కారులో నుంచి దిగి వెనుక భాగంలో నిలబడి ఉన్నారు. ఇదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన కోళ్ల వ్యాన్ అదుపు తప్పి కారును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో కారు, వ్యాన్ మధ్య పండు మాస్టర్ చిక్కుకుపోయారు. దీంతో ఆయన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, సహచరుల

# భూములకు మాత్రమే సరిహద్దులు

**మొదటిపేజీ తరువాయి..** భారతదేశంలో ఎక్కడైనా నివసించే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాసే అధికారం ఎవరికీ లేదని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. గత పదేళ్ల కాలంలో (2014 నుండి 2024 వరకు) ఎంతోమంది తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి వ్యాపారాలు చేయడం లేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనకు సోదరుడి లాంటివారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఏపీ నుండి ఎవరూ వచ్చి తెలంగాణలో ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, జనసేన తరఫున అక్కడ పోటీ చేసేది కూడా తెలంగాణ ప్రాంతానికి చెందిన భూమి పుత్రులేనని తేల్చి చెప్పారు.

మనుషులను విభజించుకుంటూ పోతే చివరికి ఎక్కడికి చేరుకుంటామని, భూములకు మాత్రమే సరిహద్దులు ఉంటాయని, మనుషుల మనసులకు కావని హితవు పలికారు. తాను మహారాష్ట్ర, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ఎక్కడా ఇలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదన్నారు. తెలంగాణలో తన పర్యటనపై జరిగిన వివాదం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిసి జరిగిందని తాను అనుకోవడం లేదని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడైనా పోటీ చేసే హక్కు ఉన్నప్పుడు.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కేరళలోని వయనాడ్‌కు వెళ్లి పోటీ చేయలేదా అని పవన్ ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేశ సమగ్రతను, సోదరభావాన్ని దెబ్బతీసేలా ఎవరూ ప్రవర్తించవద్దని ఆయన సూచించారు.

# దేశ రాజధానిలో ఘోర అగ్ని ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..** తెలుస్తోంది. మృతుల్లో ఎక్కువ మంది వైద్య చికిత్సల కోసం భారతదేశానికి వచ్చిన మధ్య ఆసియా, ఆఫ్రికా (నైజీరియా, లైబీరియా, మొజాంబిక్), బంగ్లాదేశ్ దేశాలకు చెందిన విదేశీయులు ఉన్నట్లు సమాచారం.

ప్రమాద తీవ్రతను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, సమీపంలోని దుకాణం నుండి పరుపులు తెచ్చి రోడ్డుపై పరిచారు. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు బిల్డింగ్ పై అంతస్తుల నుండి కిందకు దూకడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు 8 ఫైర్ టెండర్లతో రంగంలోకి దిగి మంటలను అదుపుచేశారు. బేస్‌మెంట్‌లో చిక్కుకున్న వారితో సహా 40 మందికి పైగా సహాయక సిబ్బంది రక్షించి, ఎయిమ్స్, మ్యాక్స్ తదితర ఆస్పత్రులకు తరలించారు. ప్రస్తుతం క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అనుమతులు ఉల్లంఘించి హోటల్ నడుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేస్తూ, ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (ృవీచీ=ఖీ) నుండి మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. బాధితులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

## మద్యం ఆదాయంపై ప్రత్యేక దృష్టి

**అందుబాటులోకి కొత్తగా 150, 200 ఎంఎల్ బాటిళ్లు**

**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం విక్రయాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మద్యం సీసాల పరిమాణాలకు అదనంగా కొత్త సైజులను ప్రవేశపెట్టేందుకు చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ పాత నిబంధనలను సవరిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మార్కెట్లో 90ఎంఎల్, 180ఎంఎల్, 375ఎంల్, 750ఎంఎల్ పరిమాణాల్లో మద్యం బాటిళ్లు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీటితో పాటు కొత్తగా 150, 200 ఎంఎల్ పరిమాణాల్లో మద్యం సీసాలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అయితే, కొత్త సీసాల పరిమాణాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ మద్యం ధరల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని ఎక్సైజ్ శాఖ స్పష్టం

చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మద్యం మార్కెట్లో కొత్త మార్పులకు దారితీయనుంది.

## ఆన్‌లైన్ బెట్టింగ్ కు రాజ్యాంగ రక్షణ లేదు

**సుప్రీకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ**

న్యూఢిల్లీ, :ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది నైపుణ్యానికి సంబంధించిన ఆట అయినప్పటికీ దానికి రాజ్యాంగ రక్షణ ఉండబోదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక చేసిన చట్టాల రాజ్యాంగబద్ధతను సమర్థించింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉందని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. సమాజ హితం, శాంతి భద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ఎ÷-లాట్‌ఫామ్‌లపై నిషేధం విధించడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. అటువంటి ఆటలు ఆడడానికి నైపుణ్యం

# 24 గంటల్లో కేరళాకు రుతు పవనాలు

**మొదటిపేజీ తరువాయి..** అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలోనే గురువారం నాటికి నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్ర పరిసర ప్రాంతాలు, లక్షద్వీప్ దీవులతో పాటు కేరళ, తమిళనాడులోని పలు ప్రాంతాల్లో రుతుపవనాలు ప్రవేశించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడింది.

మరోవైపు, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మీదుగా కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం వల్ల మధ్యప్రదేశ్ నుండి విదర్భ, తెలంగాణ, రాయలసీమ మీదుగా ఉత్తర తమిళనాడు వరకు ఒక ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక గడచిన 24 గంటల వాతావరణ వివరాలను పరిశీలిస్తే.. నెల్లూరు జిల్లా కావలిలో అత్యధికంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, విశాఖపట్నం జిల్లా భీమిలి పరిసరాల్లో గరిష్టంగా 2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ప్రస్తుతం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నట్లు వాతావరణ అధికారులు పేర్కొన్నారు.

## భారత్‌కు ఎస్-400 'సుదర్శన్' సుదీర్ఘ శ్రేణి ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్

**మొదటిపేజీ తరువాయి..** 5 స్క్వాడ్రన్ల కొనుగోలుకు భారత్ ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా 3 స్క్వాడ్రన్లను రెండేళ్ల క్రితమే భారత్ అందుకుంది. అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా మిగిలిన రెండు స్క్వాడ్రన్ల సరఫరాలో కొంత ఆలస్యం జరగగా, తాజాగా నాల్గవది భారత్‌కు చేరింది. రాబోయే మరికొన్ని నెలల్లోనే ఐదవ స్క్వాడ్రన్ కూడా దేశానికి చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లను ఎదుర్కోవడంలో ఎస్-400 సుదర్శన్ సిస్టమ్ అత్యంత కీలక పాత్ర పోషించింది. ఆ సమయంలో 300 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ప్రయాణిస్తున్న పాక్ వైమానిక దళానికి చెందిన కీలక నిఘా విమానాన్ని కూల్చివేసి, ఉపరితలం నుండి గగనతలానికి అత్యంత సుదీర్ఘ శ్రేణిలో లక్ష్యాన్ని ఛేదించిన రికార్డును ఇది సొంతం చేసుకుంది. ఏకకాలంలో 600 కిలోమీటర్ల పరిధిలోని శత్రు లక్ష్యాలను గుర్తించి, 40 నుండి 400 కిలోమీటర్ల దూరంలోని క్షిపణులు, డ్రోన్లు, స్టీల్త్ ఫైటర్ జెట్‌లను ఒకేసారి ఢీకొట్టగల సామర్థ్యం దీనికి ఉంది. రష్యా నుంచి తాజాగా అందిన ఈ నాల్గవ స్క్వాడ్రన్‌ను పశ్చిమ బెంగాల్ లేదా పశ్చిమ సరిహద్దు సెక్టార్‌లలో మోహరించే అవకాశాలు ఉన్నాయి.

మరోవైపు, రష్యా టెక్నాలజీకి ఏమాత్రం తీసిపోని విధంగా శత్రు విమానాలు, డ్రోన్లను ముందే అడ్డుకునేందుకు భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో 'ప్రాజెక్ట్ కుషా' (సుదర్శన్ చక్ర ఇనిషియేటివ్) కింద సొంత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని రూపకల్పన మరియు ఉత్పత్తి ప్రక్రియలో ఇండియన్ డిఫెన్స్ మేజర్ 'సోలార్ ఇండస్ట్రీస్' భాగస్వామిగా వ్యవహరిస్తోంది.

## అమరావతిపై విషంచిమ్ముతున్న జగన్

**రాజధానిపై పూటకో మాట..పూటకో ప్రకటన దారుణం**

**మండిపడ్డ మంత్రి సవిత**

అమరావతి, : ఏపీ రాజధాని అమరావతి, రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. జగన్ వైఖరి వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేదని, ఆయన రాష్ట్రాన్ని ఎప్పటికీ అభివృద్ధి చేయనివ్వరని విమర్శించారు. రాజధాని విషయంలో స్థిరత్వం లేకపోవడమే వైసీపీ సిద్ధాంతమని మంత్రి సవిత దుయ్యబట్టారు. రాజధానిపై రోజుకో మాట, పూటకో ప్రకటన చేయడం జగన్‌కు అలవాటుగా మారింది. గతంలో అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాష్ట్ర రాజధానిగా స్వాగతిస్తున్నామని జగన్ స్వయంగా చెప్పలేదా?' అని మంత్రి సవిత ప్రశ్నించారు. 'మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పుకొనే జగన్.. అధికారంలోకి రాగానే మూడు రాజధానుల డ్రామా తెరపైకి తెచ్చి ఏ ప్రాంతాన్నీ అభివృద్ధి చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. 5 ఏళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన

చేసిన జగన్.. ఇప్పుడు మావిగన్ అంటూ మరో మాట మాట్లాడుతున్నారు. నలుగురు కుటుంబ సభ్యులున్న జగన్ కోసం నాలుగు ప్యాలెస్‌లు నిర్మించుకోవచ్చు కానీ.. రాష్ట్రంలోని 5 కోట్ల జనాభా కోసం అంతర్జాతీయ స్థాయి రాజధానిని నిర్మించకూడదా అని మంత్రి నిలదీశారు.

# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

- ఇద్దరు బైక్‌లపై రవాణా చేస్తున్న నలుగురు ఖమ్మం యువకుల అరెస్ట్

భద్రాచలం జూన్ 03 (జన సంఘర్షణ)

**సరిహద్దుల్లో ముమ్మర తనిఖీలు**

భద్రాచలం పరిసర ప్రాంతాలలో ఎక్సైజ్ శాఖ నిఘాను తీవ్రం చేసింది. మత్తు పదార్థాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా సరిహద్దు రహదారులపై ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

**ఉన్నతాధికారుల ఆదేశాలతో నిఘా**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఈఎస్ కే.తిరుపతి ల మార్గదర్శకత్వంలో ఈ ప్రత్యేక తనిఖీలను చేపట్టారు. ఇందులో భాగంగా సరిహద్దు మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

**ఇసుక రీచ్ వద్ద వాహనాల తనిఖీ**

ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ సిహెచ్. శ్రీహరి రావు తన సిబ్బందితో కలిసి కూనవరం నుండి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఇసుక రీచ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో అటుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను అనుమానాస్పదంగా గుర్తించి ఆపారు.

**మొదటి బైక్‌లో 4.300 కేజీల గంజాయి లభ్యం**

అధికారులు ఆపిన మొదటి వాహనం యమహాని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, అందులో దాచి ఉంచిన 04.300 కేజీల ఎండు గంజాయి బయటపడింది. దీంతో అధికారులు సదరు వాహనాన్ని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

**మొదటి వాహనంలోని నిందితుల వివరాలు**

ఈ మొదటి బైక్‌పై గంజాయి తరలిస్తూ పట్టుబడిన వారిని ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెం నివాసి భానోత్ వీరేందర్ (ఏ1), అలాగే రమణ గుట్ట



ప్రాంతానికి చెందిన గుత్తికొండ యశ్వంత్ (ఏ2)గా ఎక్సైజ్ అధికారులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

**రెండో బైక్‌లో 5.200 కేజీల గంజాయి గుర్తింపు**

అదే సమయంలో వెనుక వస్తున్న రెండో వాహనం హోండా షైన్‌ను కూడా అధికారులు ఆపి సోదా చేశారు. ఈ వాహనంలో అంతకంటే ఎక్కువగా, అంటే దాదాపు 05.200 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది.

**రెండో వాహనంలోని నిందితుల వివరాలు**

రెండో బైక్‌పై ప్రయాణిస్తున్న వారిని ఖమ్మం జిల్లా లెనిన్ నగర్‌కు చెందిన షేక్ ఖాసీం (ఏ3), పాండురంగాపురం ప్రాంతానికి చెందిన షేక్ అమీర్ (ఏ4)గా నిర్ధారించారు. వీరు ఇద్దరూ కలిసి ఈ మత్తు పదార్థాన్ని తరలిస్తున్నట్లు తేలింది.

**సీలేరు నుండి ఖమ్మంకు తరలింపు**

నిందితులు నలుగురు కలిసి ఈ భారీ మొత్తంలో గంజాయిని ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతమైన సీలేరు నుండి కొనుగోలు చేసి, ఖమ్మం జిల్లాకు తరలించేందుకు యత్నించినట్లు అధికారుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**రూ. 6.20 లక్షల విలువైన ఆస్తుల స్వాధీనం**

ఈ దాడిలో మొత్తం 09.500 కేజీల ఎండు గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలు, నిందితుల వద్ద ఉన్న రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 6,20,000 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.

**విజయవంతంగా ముగిసిన ఆపరేషన్ - అధికారుల ప్రశంసలు**

ఈ విజయవంతమైన తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు ఖలీల్ అహ్మద్, జమాల్ షరీఫ్, కానిస్టేబుళ్లు శివకుమార్, నాగరాజు, ప్రసన్నకుమార్, ఉపేందర్‌లు చురుగ్గా పాల్గొన్నారు.

ముఖ్య గమనిక: గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఎలాంటి సమాచారం ఉన్నా ప్రజలు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్ఐ శ్రీహరి రావు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల ఉత్తర్వుల కోసం ఇల్లందులో ఏఐటీయూసీ ధర్నా

- ఇల్లందులో ఏఐటీయూసీ భారీ ధర్నా

ఇల్లందు జూన్ 03 (జన సంఘర్షణ)

సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల నియామక ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందు సింగరేణి జనరల్ మేనేజర్ (+వీ) కార్యాలయం ముందు భారీ ధర్నా మరియు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకుడు సారయ్య మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా మెడికల్ అన్‌ఫిట్ అయిన డిపెండెంట్ ఉద్యోగులు, వారి పిల్లల ఉద్యోగాల కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సింగరేణి గుర్తింపు సంఘంగా తాము పలుమార్లు యాజమాన్యాన్ని కలిసి డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని కోరినప్పటికీ, ఉత్తర్వులు విడుదల చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.డిపెండెంట్ ఉద్యోగాల సమస్యతో పాటు కార్మికుల ఇతర సమస్యలను కూడా పరిష్కరించకపోతే, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని కార్మిక నాయకులు హెచ్చరించారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సింగరేణి



జీఎం ఈసం కృష్ణయ్యకు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాసా శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, రాజారాం పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన పద్మశాలి సంఘం ప్రముఖ కీలక నేతలు

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మండల అధ్యక్షులు విజయ్ నాయుడు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక
- టౌన్ రాజకీయాల్లో మారుతున్న సమీకరణాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, జూన్ 3(జనసంఘర్షణ ) :

చర్ల పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ ఊతమిచ్చే పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు, ముఖ్యంగా పద్మశాలి సంఘానికి చెందిన ప్రభావవంతమైన నేతలు చింత నాగేంద్ర బాబు,నాగబాబు , ఇరసవడ్ల రాము, చిప్ప మూర్తి, అలవాల మురళి, సిపిఎం పార్టీ సభ్యులు బండారి నరసింహారావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మండల అధ్యక్షులు విజయ్ నాయుడు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చింత నాగేంద్ర బాబు, నాగబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలు, విధానాలు, రాష్ట్రంలో పార్టీ చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై చేరుతున్నట్లు తెలిపారు. పద్మశాలి సంఘంలో బలమైన నాయకత్వం కలిగిన నేతలు కాంగ్రెస్‌లో చేరడంతో చర్ల టౌన్‌లో పార్టీకి మరింత బలం చేకూరిందని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఇటీవల వరుస చేరికలతో కాంగ్రెస్ పార్టీ గ్రామాలు, పట్టణాల్లో తన ప్రభావాన్ని విస్తరించుకుంటోందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డి సి సి ఉపాధ్యక్షులు చీమలమర్రి





మురళి, మండల అధ్యక్షులు విజయ్ నాయుడు, సీనియర్ నాయకులు లంక రాజు, తాండవ రాయుడు, ముమ్మానేని అరవింద్, నాని బాబు, బ్రహ్మానంద రెడ్డి, కార్యకర్తలు పాల్గొని కొత్తగా చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆహ్వానించారు.

# ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ: ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

భద్రాచలం జూన్ 03 (జన సంఘర్షణ)



భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం ఘనంగా పంపిణీ చేశారు. గతంలో మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇల్లుగా మారుస్తూ ప్రభుత్వం ఈ పట్టాలను మంజూరు చేసింది. ఇందులో భాగంగా అంజిపాక గ్రామానికి చెందిన 25 మందికి, గౌరారం గ్రామానికి చెందిన 23 మందికి, మారాయిగూడెం గ్రామానికి చెందిన 25 మందికి మరియు తూరుబాక గ్రామానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల పాలిట వరంగా మారిందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. తమ సొంతింటి కల సాకారమవుతున్నందుకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ... ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, రెవెన్యూ - గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం తమకు ఇంటి పట్టాలు అందజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు చాటుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# టేకులగుంపులో కోరం సురేందర్ పర్యటన: కల్వర్ట్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ

ఇల్లందు జూన్ 3 (జన సంఘర్షణ)



**సమస్యలు అడిగి తెలుసుకున్న సురేందర్:**

లచ్చగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని టేకులగుంపు గ్రామంలో కోరం సురేందర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి గ్రామంలో ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలోనూ, సాధారణ రోజుల్లోనూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారుతోందని, తమ ప్రాంతంలో తక్షణమే ఒక కల్వర్ట్ (చిన్న వంతెన) నిర్మించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

**ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం:**

గ్రామస్థులు తెలిపిన సమస్యపై కోరం సురేందర్ సానుకూలంగా స్పందించారు. కల్వర్ట్ లేకపోవడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తాను స్వయంగా చూశానని, ఈ సమస్యను తక్షణమే గౌరవ శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకి పరిస్థితిని వివరించి, వీలైనంత త్వరగా కల్వర్ట్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా చూస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు:**

ఈ పర్యటనలో లచ్చగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు, కోయగూడెం సర్పంచ్ సుభాష్ చంద్ర బోస్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. నాయకులతో పాటు గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ గ్రామ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి విజయవంతంగా వివరించారు.

# మాలపల్లి దారిని పరిశీలించిన కోరం సురేందర్: బ్రిడ్జి, రోడ్డు మంజూరుకు హామీ

ఇల్లందు జూన్ 03 (జన సంఘర్షణ)



కొత్త తండా (పి) గ్రామ పంచాయతీ పరిధిలోని మాలపల్లి గ్రామాన్ని నాయకులు కోరం సురేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా మాలపల్లి నుండి దుబ్బతండా మధ్యలో ఉన్న రహదారి సమస్యను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, తన సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో ఆ మార్గాన్ని శుభ్రం చేయించి తాత్కాలికంగా ఇబ్బందులు తొలగించారు. అయితే, సదరు దారి మధ్యలో శాశ్వత పరిష్కారంగా బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరం సురేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన స్పందిస్తూ.. ఈ సమస్యను గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే బ్రిడ్జితో పాటు కొత్త రోడ్డు కూడా మంజూరయ్యేలా చూస్తామని, ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటన పరిశీలన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అజ్మీర అరుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చా సుధాకర్, మాజీ ఎంపీటీసీ సరోజినీ, పెగల్లపాడు సర్పంచ్ కోరం హనుమంతు, అలాగే ముఖ్య నాయకులు సుఖ్య, బిక్కు లాల్, హనుమంతురావు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో భారీగా ఎస్సైల బదిలీలు

- నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఎస్సైలు బదిలీ అయ్యారు.
- ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

నిజామాబాద్/జూన్ 3/(జన సంఘర్షణ)

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 20 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం కీలక పోస్టింగ్‌లో ఉన్న వారిని తప్పించి లూప్‌లైన్‌కు బదిలీ చేశారు. అలాగే లూప్‌లైన్, ఎస్సై-2లుగా కొనసాగుతున్న వారికి ఎస్‌హెచ్‌వోలుగా బాధ్యతలు కట్టబెట్టారు.

**బదిలీ అయిన ఎస్సైలు వీరే........**

ఇందల్వాయి ఎస్సై సందీప్‌ను ధర్పల్లి ఎస్సైగా బదిలీ చేశారు. ధర్పల్లి ఎస్సై సామ శ్రీనివాస్‌ను వీఆర్‌కు అటాచ్ చేశారు. వీఆర్‌లో ఉన్న సుమలతకు ఇందల్వాయి ఎస్‌హెచ్‌వో బాధ్యతలు అప్పగించారు. కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డిని మాక్లూర్‌కు బదిలీ చేశారు. మాక్లూర్‌లో కొనసాగుతున్న ఎస్సై రాజశేఖర్‌ను బోధన్ రూరల్ పీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న మచ్చేందర్‌ను ఎస్‌బీకి అటాచ్ చేశారు. అలాగే వెయిటింగ్‌లో ఉన్న శ్రీనివాస్‌ను కోటగిరి ఎస్సైగా నియమించారు. కోటగిరిలో ఉన్న సునీల్?ను ఐదో టౌన్ ఎస్సై-1గా పంపించారు. వీఆర్‌లో వినయ్‌ను నందిపేట ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. ప్రస్తుతం నందిపేట ఎస్‌హెచ్‌వోగా ఉన్న శ్యాంరాజ్‌ను వీఆర్‌కు అటాచ్ చేశారు. జగిత్యాల ఎస్‌బీలో ఉన్న సతీశ్‌ను కమ్మర్‌పల్లి ఎస్‌హెచ్‌వోగా నియమించారు. వీఆర్‌లో ఉన్న మనోజ్ కుమార్‌ను రుద్రూర్ ఎస్సైగా బదిలీ చేశారు. రుద్రూర్‌లో ఉన్న సాయన్నను వీఆర్‌కు పంపించారు. ఐదో టౌన్ ఎస్సై-1 గంగాధర్‌ను రెంజల్ పీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. వీఆర్‌లో యాదగిరిని ఆరో టౌన్ ఎస్సైగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న వెంకట్




రావును సీటీసీ పంపించారు. వీఆర్‌లో ఉన్న సందీప్‌ను టూటౌన్ ఎస్సై-1గా నియమించారు. రెండో టౌన్‌లో ఉన్న సయ్యద్ ముజాహిద్‌ను ఎస్‌బీకి బదిలీ చేశారు. సీసీఎస్‌లో ఉన్న చంద్రమోహన్‌ను సీసీఆర్‌బీకి పంపించారు. వీఆర్‌లో ఉన్న టి.గోవింద్‌ను సీఎస్‌బీకి బదిలీ చేశారు.

# ఉద్యోగులను పెన్షనర్లలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల జూన్ 03(జనసంఘర్షణ ):

చర్ల మండలంలో బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగస్థులు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఉద్యోగులనే మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల్లో పి ఆర్ సి ఇస్తాము, డిఏ లు ఇస్తామని,మాయ మాటలు చెప్పి గెలిచిన ప్రభుత్వం 3 వ సంవత్సరం వస్తున్న పి ఆర్ సి కాని డిఏ లు ఇవ్వకపోవడం ఉద్యోగుల ఉద్యమాలను పక్క దారి పట్టిస్తు, ఉద్యోగులు ఏమాత్రం అడగని ఇ హెచ్ ఎస్ హెల్త్ కార్డు ఇచ్చి 1 పాయింట్ 5 ఉద్యోగుల జీతాలలో కటింగ్ చేయడం జరిగింది. సంవత్సరానికి 520 కోట్ల ప్రభుత్వం ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల నుండి ప్రభుత్వానికి చేరుతుంది. ఎటువంటి విధివిధానాలు ఉద్యోగలకు తెలపకుండా హెల్త్ కార్డులు ఇవ్వకుండా జూన్ నెల నుండి మీ జీతాలలో కటింగ్ ఉంటుందని చెప్పిన ప్రభుత్వం హడావిడి గా మే నెలలోనే ఒక్కొక్కరికి 2వేలు నుండి 500 వరకు కట్ అయినవి. భార్య,భర్త ఉద్యోగులకు ఇద్దరికి కట్ చేశారు, ఒక్కరికీ మాత్రమే కట్ చేయాలి, ప్రభుత్వాని డబ్బులు అవసరం అయి ఉంటుంది, అందుకే జూన్ లో కట్ చేయవలసింది మే నెల జీతం లో కట్ చేశారు, రెండవ మోసం రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ 100 రోజుల్లో ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ ఇంత వరకు 10 శాతం కూడా పెన్షన్ బెనిఫిట్స్ అందలేదు. ఉద్యోగ సంఘ నాయకులు హెల్త్ స్కీమ్ మాయలో పడి పి ఆర్ సి గురించి డిఏ ల గురించి మర్చిపోయరు. ఎంతో చదువుకున్న మీరే మోసపోతె సామాన్య ప్రజలు మోసం పోవడం పెద్ద విశేషం కాదు ఇప్పటికైనా ఈ స్కీమ్ ద్వారా మంచు మందు లాభమా నష్టమా ఆలోచన చేయండి. ప్రభుత్వాం ఏదో చెప్పింది అని వొప్పుకొంటే మిమ్మల్ని నమ్ముకున్న ఎంతోమంది ఉద్యోగస్థులు నష్టపోతారు. ఎందుకండి మీకు ఇచ్చే డీఏ లకు డబ్బులు లేక ఇవ్వడం లేదు. మన డబ్బులు 520 కోట్లకు ప్రభుత్వాం 520 కోట్ల జమచేస్తుందా ప్రభుత్వాం చేసే మోసాన్ని గ్రహించండి అని మండల ఉద్యోగస్తులకు మండల



కన్వీనర్ దొడ్డి తాతారావు తెలియజెసారు.

# భద్రాచలంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

- ఒక కేజీ గంజాయి, బైక్ స్వాధీనం

భద్రాచలం, జూన్ 03 (జన సంఘర్షణ)

భద్రాచలం పట్టణంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేశారు. డిఎస్పీ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్యాం ప్రసాద్ తన సిబ్బందితో కలిసి గోదావరి కరకట్ట, రెడ్డి సత్రం సమీప ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ ముఠా పట్టుబడింది. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన సదరు వ్యక్తులను సిబ్బంది చాకచక్యంగా పట్టుకుని విచారించారు. విచారణలో వారి పేర్లు వాడపర్తి సురేష్, షేక్ షఫీర్ పాషా అలియాస్ సప్పుగా తేలింది. వీరిద్దరూ భద్రాచలం ప్రాంతానికి చెందినవారేనని పోలీసులు గుర్తించారు. గత కొంతకాలంగా గుర్తుతెలియని వ్యక్తుల నుంచి గంజాయిని కొనుగోలు చేస్తున్న వీరు, భద్రాచలం మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని వినియోగదారులకు చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నట్లు విచారణలో అంగీకరించారు. నిందితుల వద్ద నుండి సుమారు 45,000/- రూపాయల విలువైన ఒక కేజీ గంజాయితో పాటు, ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులపై భద్రాచలం పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ బి. రామకృష్ణ కేసు నమోదు చేసి, తదుపరి రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. ఈ సందర్భంగా భద్రాచలం డిఎస్పీ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో స్థానిక యువత ఎక్కువగా గంజాయి రవాణాకు, వ్యసనాలకు బానిసవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని




హెచ్చరించారు. గంజాయి రవాణా, విక్రయాలు మరియు నిల్వకు సంబంధించి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని డిఎస్పీ స్పష్టం చేశారు.

# దళిత, గిరిజన జర్నలిస్టుల రక్షణే లక్ష్యం : కాదేపురం గంగన్న

పోతంగల్/జూన్3/(జన సంఘర్షణ)

దళిత, గిరిజన జర్నలిస్టుల రక్షణతో పాటు వారి అభివృద్ధి తమ లక్ష్యమని ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగన్న అన్నారు. రాష్ట్రంలోని దళిత, గిరిజన జర్నలిస్టుల రక్షణతో పాటు వారి అభివృద్ధి, సంక్షేమమే తమ సంకల్పమని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగన్న అన్నారు. కోటగిరి మండల, ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉమ్మడి కోటగిరి, మండలాల్లోని దళిత జర్నలిస్టులతో కలిసి ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పనిచేస్తూ, సమాజానికి మూల స్థంభమైన జర్నలిస్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అక్రిడిటేషన్ల విషయంలో న్యాయం చేయాలని కోరారు. చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు అనే తేడా చూపకుండా ఆయా పత్రికలలో పని చేసే ప్రతీ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందించాలన్నారు. అదేవిదంగా హెల్త్ కార్డులు, జర్నలిస్టుల పిల్లల చదువులో పూర్తి శాతం రాయితీ కల్పించాలని కోరారు



**ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి...**

ప్రతీ జర్నలిస్టుకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే నిజామాబాద్ జిల్లాలో ఉన్న దళిత, గిరిజన జర్నలిస్టులను ఏకం చేసి జిల్లా ప్రథమ మహాసభను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బేగరి రాములు, రాము, భీంరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నకిలీ పోలీస్ ముఠా అరెస్ట్: తుపాకులు, పోలీస్ కార్లు స్వాధీనం

హైదరాబాద్ జూన్ 03 (జన సంఘర్షణ)



హైదరాబాద్‌లో పోలీసుల పేరుతో చలామణి అవుతూ, ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న ఒక ప్రమాదకరమైన నకిలీ పోలీస్ ముఠాను కూకట్‌పల్లి సీసీఎస్, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో అరెస్ట్ చేశారు. ఈ ముఠాకు చెందిన ప్రధాన నిందితుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కుత్బుల్లాపూర్ డీసీపీ కోటిరెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లికి చెందిన పూర్ణచందర్ రావుపై గతంలో హర్యానాలో నమోదైన ఒక కేసును సాకుగా చూపి, ఈ ముఠా అతడిని బెదిరించి భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసింది. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిఘా పెట్టి ఈ ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ఘరానా మోసాలకు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన నాగరాజు రఘువర్మ ప్రధాన సూత్రధారిగా గుర్తించారు. విచారణలో రఘువర్మపై గతంలోనే రెండు సార్లు పీడీ యాక్ట్ నమోదైనట్లు తేలింది. అయినప్పటికీ అతడు బుద్ధి మార్చుకోకుండా, పోలీస్ అధికారిగా నటిస్తూ, అమాయకులను మోసం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుంచి పోలీస్ స్టిక్కర్లు ఉన్న రెండు కార్లు, ఒక దేశీయ తుపాకీ, ఒక ఎయిర్ గన్, పోలీస్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించగా.. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ అధికారుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

వర్ని: జూన్ 03( జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా వర్ని మండల పరిధిలోని తగిలేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అల్లం గంగవ్వ, ఉప సర్పంచ్ వడ్ల గంగా ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అల్లం సాయిలు, ప్రభాకర్, గాండ్ల శ్రీనివాస్, యాదుల్, మ్యాదరి సాయిలు, దర్శనం శంకర్, అన్వర్ హుస్సేన్, బక్క రాములు తో పాటు సుమారు 50 మంది బాన్సువాడలోని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సంధర్బంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన పోచారం భాస్కర్ రెడ్డి. పాల్గొన్న వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు.

## నూతన వస్త్ర అలంకరణలో గ్రామ సర్పంచ్ మమత



వర్ని: జూన్ 03(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా వర్ని మండలం జలాల్ పూర్ గ్రామ సర్పంచ్ ఇల్తెం మమత. బాలు కుమారుడు ప్రణవ్, కుమార్తె ఆరాధ్య ఇల్తెం పావని. శంకర్ కుమార్తె శ్రేష్ట, కుమారుడు శ్రేయాన్‌ల నూతన వస్త్రధారణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి. పోచారం సురేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఓల్డ్ గ్రామం జల్లపల్లి చెరువులో చేపల మృతి విషప్రయోగం అనుమానం





జల్లపల్లి/జూన్ 3/(జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా, పోతంగల్ మండలం లోని ఓల్డ్ జల్లపల్లి విలేజ్ చెరువులో వందల చేపలు చనిపోయి తేలుతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు క్రిమిసంహారక మందులు కలిపారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, సంఘటనా స్థలానికి చేరుకొని నీటిని, చనిపోయిన చేపలను నమూనాగా సేకరించారు. విచారణ జరుపుతున్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మేత్రి పెద్ద భూమయ్య, సెక్రెటరీ శ్రీ గంధం పోశెట్టి, తెలిపిన విషయం ప్రకారం 9 టన్నుల నుండి 10 టన్నుల మధ్యలో చేపలు చనిపోయాయని తెలిపారు.గంగపుత్రులు కన్నీరు మున్నేరు అవుతున్నారు విష ప్రయోగాన్ని చేసిన వారిని వెంటనే పట్టుకోమని శిక్షించాలని పోలీసులను కోరడం జరిగింది.

## తాడేపల్లిలో మంత్రి మండిపల్లి 'ప్రజాదర్బార్

కుప్పం,జూన్ 03 (జనసంఘర్షణ ):



తాడేపల్లి లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని, వాటి త్వరితగతిన పరిష్కారానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి ఆయన స్వయంగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మంత్రి స్పష్టం చేశారు.

## విశాఖపట్నంలో 'రీజినల్ వరల్డ్ ఫుడ్ ఇండియా' సదస్సు

కుప్పం,జూన్ 03 (జనసంఘర్షణ ):




భారతదేశంలో సరికొత్త ప్రాంతీయ ఆహార విప్లవానికి ఆంధ్రప్రదేశ్ వేదిక కాబోతోంది. జూలై 9, 10 తేదీల్లో విశాపట్నం నగరం ప్రతిష్టాత్మకమైన మొదటి 'రీజినల్ వరల్డ్ ఫుడ్ ఇండియా' సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఫుడ్ ప్రాసెసింగ్ (ఆహార శుద్ధి) రంగంలో సరికొత్త ఆవిష్కరణలు, భారీ పెట్టుబడులు మరియు సరికొత్త ఉపాధి అవకాశాలను ఒకే గొడుగు కిందికి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ మెగా ఈవెంట్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఉన్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తూ, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సరికొత్త జవజీవాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

## వైభవంగా ముగిసిన గంగ జాతర

కార్వేటినగరం జూన్ 3 (జనసంఘర్షణ ):
కార్వేటినగరం మండలం ఆర్ కె వి బి పేట పంచాయతీలో ఉన్నఇందిరా కాలనీ గ్రామంలో శ్రీ గంగమ్మ జాతరకు వైభవంగా ముగిసింది. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి పొంగలిపెట్టి మొక్కలు తీర్చుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి జనసేన పార్టీ నాయకులు చక్రవర్తి పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శతాబ్ది ఉత్సవాల్లో ఘనంగా వేడుకలు









పోతంగల్/జూన్ 3/(జన సంఘర్షణ)
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోతంగల్ మండల పరిధిలో గల సాయిబాబా కళ్యాణ మండపంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గీత యజ్ఞం వ్యవస్థాపకులు విశోక తీర్థస్వామి వారు మాట్లాడుతూ ప్రతి ఒక హిందువు బంధువులు గుడికి వెళ్ళే ప్రతి ఒక్క భక్తులు హుండీలో డబ్బుకు వెయ్యకుండా ఉత్తరాలు రాయాలని ఆ ఉత్తరాల్లో మేము హుండీలో వేసే ప్రతి ఒక రూపాయి దేని కోసం వాడతారో అని రాయమని హిందువులకు పిలుపునిచ్చారు.. అలాగే నర్రా వెంకట శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక హిందువు బంధువు హిందూ మతం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, హిందువులు అందరూ ముగ్గురు పిల్లల్ని కానీ హిందువుల జనాభా పెంచాలని, హిందువులు ఐక్యంగా ఉండాలని, లవ్ జిహాద్ నుంచి బయట పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో గల వివిధ గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## చర్ల తుడుం దేబ్బా నాయకులు పోరు కేకలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల, జూన్ 03 (జనసంఘర్షణ ):



ఆదివాసి పోరు కేక బహిరంగ సభను విజయవంతం చేయడానికి తుడుం దెబ్బ చర్ల మండల కమిటీ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షుడు సోడి అనిల్ కుమార్ నూగురు తాలూకా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరప శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షుడు శ్యామల తరుణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాసరావు, పూణెం రవికుమార్, శ్యామల శివ ప్రసాద్, శ్యామల గోవింద్, పరిశిక వినయ్, చర్ల మండలంలో గ్రామాల నుండి వచ్చి జయప్రదం చేయడం జరిగింది.

## ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి మండల అధ్యక్షులు వెంకటరమణ

రామకుప్పం జూన్ 3 (జనసంఘర్షణ ):



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడును బుధవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న వివిధ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రం అందించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం రైతుల అభ్యున్నతి గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతం కోసం విన్నవించారు. గ్రామీణ రహదారుల నిర్మాణం హౌసింగ్ మరియు ఇళ్ల స్థలాల మంజూరు జల్జీవన్ మిషన్ పనుల పురోగతి సాగునీటి విస్తరణ పనులు గోవిందపల్లి నుండి ఆరిమానుపెంటవరకు డబుల్ రోడ్ల నిర్మాణం పేదల పక్కా గృహాలు గృహ నిర్మాణంలో పెండింగ్ బిల్లులు షాది మహల్ మరమ్మత్తు పనులు కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి కావాల్సినన్ని నిధులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందించాడు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## జూన్ 7లోగా మొక్కజొన్న సేకరణ పూర్తి చేయాలి

◆ **పద్మాజీవాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి /జూన్ 3/(జన సంఘర్షణ)
జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన సదాశివనగర్ మండలం పద్మాజీవాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు, రవాణా ప్రక్రియల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రం ద్వారా ఇప్పటివరకు 18,840 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇందులో 15,000 క్వింటాళ్ల మొక్కజొన్నను ఇప్పటికే గోదాములకు తరలించగా, ప్రస్తుతం కేంద్రం వద్ద 3,840 క్వింటాళ్ల మొక్కజొన్న నిల్వ ఉన్నట్లు తెలిపారు. అలాగే కేంద్రంలో ఇంకా 16 మొక్కజొన్న కుప్పలు ఉండగా, వాటి ద్వారా సుమారు 3,000 సంచుల మొక్కజొన్న కొనుగోలు జరిగే అవకాశం ఉందని వివరించారు.కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. జూన్ 7వ తేదీలోగా మొక్కజొన్న సేకరణ ప్రక్రియను పూర్తిచేయాలని డీఎం మార్క్‌ఫెడ్‌ను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర ప్రయోజనాలు పూర్తిగా అందేలా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా సహకార అధికారి (డీసీఓ), డీఎం మార్క్‌ఫెడ్, జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్‌ఓ), డీఎం (సివిల్ సప్లైస్), తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి (ఎంఏఓ), మానిటరింగ్ అధికారి, పీఏసీఎస్ అధ్యక్షులు, సర్పంచ్, వార్డు సభ్యులు, పీఏసీఎస్ కార్యదర్శి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆహారమే ఔషధం-కిచెన్ ఫార్మసీ తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

◆ **గుంటూరులో లలిత పివిఎస్ హాస్పిటల్‌లో ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



కుప్పం,జూన్ 03 (జనసంఘర్షణ ):
మంచి అలవాట్లు, సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం మాత్రమే మనిషి ఆరోగ్యానికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం గుంటూరు జిల్లాలో పర్యటించి నూతనంగా నిర్మించిన లలిత పీవీఎస్ హాస్పిటల్ ను ప్రారంభించారు. మొత్తం 600 పడకల సామర్థ్యంతో అత్యంత అధునాతన అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానంతో ఆసుపత్రిని నిర్మించారు.రోగుల సౌకర్యార్థం దాదాపు 32 రకాల వైద్య విభాగాలకు సంబంధించిన సూపర్ స్పెషాలిటీ సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆసుపత్రిని ప్రారంభించాక ముఖ్యమంత్రి ఆస్పత్రిలోని విభాగాలను స్వయంగా పరిశీలించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం యోగా, ప్రాణాయామాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 'ఆహారమే ఔషధం-కిచెన్ ఫార్మసీ' విధానాన్ని గుర్తుచేస్తూ, మనం తినే తిండే మనల్ని రక్షిస్తుందన్నారు. ఒకప్పుడు ఎరువులు లేకుండా సహజసిద్ధంగా పంటలు పండించేవారని, కానీ నేడు యూరియా, పురుగుల మందులు విపరీతంగా వాడిన ఆహారాన్ని తీసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వైద్యరంగంలో ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానాన్ని అమలు చేస్తూ ప్రజల ఇంటి వద్దకే 42 రకాల వైద్య పరీక్షలను తీసుకువస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రోగ్రామ్ ద్వారా ఏ మందులు వేసుకోవాలి, ఎప్పుడు ఆసుపత్రికి వెళ్ళాలనేది ముందుగానే చెప్తారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని ప్రకటించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
గురువారం
04 జూన్ 2026

## గంగమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ చంద్



వెదురు కుప్పం. జనసంఘర్షణ జూన్ 3

వెదురుకుప్పం మండలంలోని మాంబేడు పంచాయతీలో బలసల గుంట గ్రామంలో అమ్మవారి జాతర కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు గురుసాల కిషన్ చంద్, విశాలాంధ్ర దినపత్రిక నియోజకవర్గ ఇంచార్జ్ మరియు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు చిల్లా గోవింద్, బిజెపి మండల అధ్యక్షుడు బోడి రెడ్డి అశోక్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ మోహన్ మోహన్ యాదవ్, బూత్ కన్వీనర్ బోడిరెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటాద్రి మరియు యువ నాయకులు యుగంధర్, ఉదయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి దేవాంగుల సంఘం ఆర్థిక సాయం

మనుబోలు,3.6.2026 జనసంఘర్షణ



మండల కేంద్రంలోని దేవాంగుల వీధికి చెందిన కటికాల సుబ్రహ్మణ్యం ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గుర్తించిన స్థానిక దేవాంగుల సంఘం మానవత్వాన్ని చాటుకుంది. మృతుని సతీమణికి తమవంతు సాయంగా బుధవారం రూ. 5,000 నగదును ఆర్థిక సాయంగా అందజేసింది. ఈ సందర్భంగా దేవాంగుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తమ సంఘం తరపున నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ఆపదలో ఉన్న కటికాల సుబ్రహ్మణ్యం కుటుంబానికి అండగా నిలిచామని తెలిపారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం సంఘం యొక్క బాధ్యతని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కన్నా సుబ్రహ్మణ్యం, యారాసి శివమ్మ, కల్లూరు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

---

వెదురు కుప్పం. జనసంఘర్షణ జూన్ 3



అందరికీ నమస్తే

మన ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, పిలుపు మేరకు

గత ఎన్నికలలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడములో విఫలమైన కారణంగా ముఖ్య అతిథిగా గంగాధర నెల్లూరు నియోజకవర్గం సమన్వయకర్త శ్రీమతి కె కృపాలక్ష్మి, మరియు శ్రీ కె నారాయణ స్వామి, మాజీ ఉప మంత్రివర్యులు సూచనల మేరకు వెన్నుపోటుకు రెండేళ్లు శాంతియుత నిరసన కార్యక్రమం..

తేది : 04.06.202 గురువారం....

సమయం : ఉదయం 9.30 గంటలకు

వేదిక : వైయస్సార్ విగ్రహం వద్ద... వెదురుకుప్పం.....

కావున వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీఎ2, ఎంపీటీసీ సభ్యులుఎంపీటీస్స్ యకులు, మాజీ సర్పంచులు, పార్టీ రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల, గ్రామ స్థాయి పదవుల్లో ఉన్నవారు మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ పై శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరుకుంటూ ఆహ్వానిస్తున్నాము...

ఇట్లు

మీ

కామసాని పద్మనాభ రెడ్డి, అధ్యక్షుడు,

వైఎస్ఆర్సిపి, వెదురు కుప్పం మండలం.

---

## ఏపీపిటిషన్స్ కమిటీన మావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు మే3,(జనసంఘర్షణ

అసెంబ్లీ మీటింగ్ హాలులో బుధవారం శాసనసభ డిప్యూటీ స్పీకర్ ఒ పిటిషన్ కమిటీ చైర్మన్ రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన "పిటిషన్స్ కమిటీ" సమావేశంలో పిటిషన్ కమిటీ సభ్యుల హోదాలో చిత్తూరుఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.హాజరయ్యారు. సమావేశంలో కాలువ గట్ల ఆక్రమణల వల్ల ప్రజలకు తలెత్తుతున్న ఇబ్బందులు, ప్రజారోగ్య సమస్యలు, వ్యాధుల నివారణకు అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.

# 'ఎలక్ట్రోర్ మ్యాపింగ్' పనులపై తహసీల్దార్ ఆగ్రహం

- బిఎల్ఓ లకు కఠిన హెచ్చరికలు

మనుబోలు, 3.6.2026 జనసంఘర్షణ

మనుబోలు మండలంలో చేపట్టిన సర్ -2026 ఎలక్టోర్ మ్యాపింగ్, ప్రోజెనీ మ్యాపింగ్ 'అనామలీస్ ఓటర్స్' గుర్తింపు పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న బూత్ లెవల్ అధికారులపై (బిఎల్ఓలు) మనుబోలు తహసీల్దార్ ఇ.రమాదేవి అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మండలంలోని బిఎల్ఓ లకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో, మనుబోలు మండలంలో ఎలక్టోర్ మ్యాపింగ్ ప్రోజెనీ మ్యాపింగ్ పనులు ఆశాజనకంగా లేవని ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బిఎల్ ఓ లపై వ్యక్తిగత సమీక్ష నిర్వహించి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. 2002 మరియు 2025 ఓటర్ల జాబితాలో సరిపోని వివరాలు ఉన్న 'అనామలీస్ ఓటర్స్'ను గుర్తించి, యాప్‌లో 'అన్‌మ్యాప్' ఆప్షన్ ద్వారా సరిచేయాలి. ఒకే వ్యక్తికి సంబంధించిన వివరాలైతే 'క్యాన్సిల్' చేయాలని, భిన్నంగా ఉంటే 'అన్‌మ్యాప్' చేసి సరైన ఓటరుకు మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. కుటుంబ వివరాలు, తండ్రి/భర్త పేరు, వయస్సు, ఇంటి నంబర్, ఫ్యామిలీ లింకేజ్ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి పెండింగ్‌లు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 243 నుండి 284 వరకు ఉన్న బిఎల్ ఓ లు ఈ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, వెంటనే పోర్టల్‌లో గణనీయమైన పురోగతిని చూపాలని తహసీల్దార్ స్పష్టం చేశారు. ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించేది లేదని, బాధ్యతగా వ్యవహరించి పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆయన మరోసారి స్పష్టం చేశారు. అనంతరం బిఎల్ఓ లకు కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో టి.ప్రదీప్, బిఎల్ ఓ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎంతోమంది కార్మికులకు మార్గదర్శి మన నాగార్జున రావు

- కార్మిక స్థాయి నుంచి డాక్టరేట్ స్థాయి వరకు ఎదిగిన మన నాగార్జున రావు
- ఎంతోమందికి మార్గదర్శి, మాంబట్టు సెజ్ లో ఒక దిక్సూచి
- సేవా దృక్పథం కలిగిన మానవతావాది, చుట్టుపక్కల గ్రామాలలో చేసిన సేవ ఎంతో?

తడ జూన్ 3 2026 జనసంఘర్షణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం నుంచి కార్మికుడిలా వచ్చి కర్షకుడిలా మారిన వైనం,1989 లో తడ మండలం మాంబట్టు సెజ్ లో మూత పడుతున్న కంపెనీని కొని కార్మికుడిలా వచ్చి తన ఆలోచన నైపుణ్యంతో 2007 లో భారత్ సర్క్యూట్ కంపెనీతో మొదలుపెట్టి అంచలంచలుగా ఎదుగుతూ అనేకమంది కార్మికులకు దారి చూపించిన మహోన్నత వ్యక్తి నాగార్జున రావు.కృషితో ఏదైనా సాధించవచ్చని పట్టుదల కలిగిన వ్యక్తి నాగార్జున రావు. పదిమందికి ఉపాధి కల్పించాలన్న తన కలను సహకారం చేసుకొని,ఇద్దర మిత్రుల ఆర్థిక సహాయంతో 5 కోట్ల పెట్టుబడితో సర్క్యూట్ బోర్డుల తయారీ కంపెనీ మొదలుపెట్టారు.150 మందికి ఉపాధి కల్పించి అనేకమందికి ఆదర్శంగా నిలిచారు. గతంలో నాగార్జున రావు ఇదే కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తూ మూతపడుతున్న అదే కంపెనీ తిరిగి కొని యజమాని స్థానానికి చేరుకున్నాడు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పుట్టి పెరిగి ఎలక్ట్రికల్ డిప్లమో చేశారు. నేటి ఈ స్పీడ్ ప్రపంచానికి సర్క్యూట్ బోర్డులు అవసరం ఎంతైనా ఉందని గుర్తేరిగి ఈ రంగాన్ని ఎంచుకొని అభివృద్ధి పథంలో దూసుకుపోయాడు. అమెరికన్ యూనివర్సిటీ ద్వారా చెన్నై లో డాక్టరేట్ తీసుకొని, ఇంటలిజెంట్ ఇండస్ట్రియల్ లిస్ట్ ద్వారా ఊటీలో అవార్డు తీసుకొని ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్న వ్యక్తి టి నాగార్జున రావు.

**సేవా దృక్పథం కలిగిన మహోన్నత వ్యక్తి నాగార్జున రావు**

మాంబట్టు సెజ్ లో కంపెనీ మొదలు పెట్టినప్పుడు నుండి చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ స్కూళ్లకు, స్కూల్లలో చదివే పిల్లలకు ఆర్థిక సహాయం చేస్తూ, కార్మికుల కుటుంబాలలో ఏ చిన్న సమస్య ఉన్న ఆర్థికంగా సహాయం చేసే వ్యక్తి నాగార్జున రావు. చదువుకొని ఖాళీగా ఉన్న ఎంతోమంది నిరుద్యోగులకు సపోర్ట్ గా ఉంటూ భరోసా ఇచ్చిన వ్యక్తి నాగార్జున రావు.




## రెడ్డీశ్వర్ రెడ్డిని సన్మానించిన వైసీపీ నాయకులు



చౌడేపల్లి జూన్ 03 జనసంఘర్షణ

ఎస్ ఐ ఆర్ బి ఎల్ ఓలా పర్యవేక్షకుడు రెడ్డీశ్వర్ రెడ్డిని పలువురు వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు రొంపిచర్ల జడ్పిటిసి అయినా రెడ్డీశ్వర్ రెడ్డి చౌడేపల్లి ఎస్ ఐ ఆర్ బి ఎల్ ఓల పర్యవేక్షకుడిగా నియమితులయ్యారు ఈ మేరకు ఆయన తొలిసారి మండలానికి రావడంతో వైసిపి నాయకులు ఆయనకు ఘన సన్మానం పలికి దుశ్యాలవాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు జడ్పీటీసీ నడింపల్లి దామోదర్ రాజు రాష్ట్ర వైసీపీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్ బాబు రాష్ట్ర మహిళా విభాగ నాయకురాలు రుక్మిణమ్మ మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మండల వైకాపా ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ మాజీ సింగిల్ విందు అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాయింట్ సర్వే పై అధికారులతో సమీక్షించిన సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

చౌడేపల్లి జూన్ 03 జనసంఘర్షణ



ఫారెస్టు రెవెన్యూ భూములకు సంబంధించిన జాయింట్ సర్వే పై మండల అధికారులతో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సమీక్షించారు బుధవారం స్థానిక మండల పరిపాలన భవనంలోని తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో ఆమె జాయింట్ సర్వేపై కూలంకుశంగా చర్చించారు ప్రత్యక్షేత్రం బోయకొండ పరిసర ప్రాంతంలో గల పుంగనూరు చౌడేపల్లి నిమ్మనపల్లి అధికారులతో బఫర్ జోన్ గురించి ఒక్కొక్కరిగా సమీక్ష నిర్వహించారు.

## విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి సేవలో చిత్తూరు ఎమ్మెల్యే

చిత్తూరు మే 3 జనసంఘర్షణ



విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామిని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రాష్ట్ర ఉప సభాపతి కె. రఘురామ కృష్ణమరాజు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఇతర నాయకులతో కలిసి దర్శించుకున్నారు. బుధవారం ఆలయ అధికారులు, అర్చకులు వీరికి స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మ తల్లిని, మల్లేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించగా, ఆలయ అధికారులు శేష వస్త్రాలు, చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బూత్ ఏజెంట్ దే కీలక పాత్ర

- పరిశీలకులు ఉరిమిట్ల కుమారి




చిత్తూరు మే 3,జనసంఘర్షణ

ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ( ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంపై ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రధానంగా బూత్ లెవెల్ ఏజెంట్లు అవగాహన పెంచుకోవాలని చిత్తూరు నియోజకవర్గ తెదేపా పరిశీలకులు పురిమిట్ల కుమారి చెప్పారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మార్గ నిర్దేశంలో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చిత్తూరు రూరల్ మండలం, నగరపాలక పరిధిలోని 10 క్లస్టర్లపరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులకు, ప్రధాన కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులకు బుధవారం సర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలనునిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం ప్రజాదర్బార్ లో జరిగిన కార్యక్రమంలో పరిశీలకులు మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూలై 15 వరకు క్షేత్రస్థాయిలో సర్ సర్వే జరుగుతుందని.ఈ సమయంలో బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతిఒక్క ఓటరు చేత ఫారం-2 సక్రమంగా పూర్తి చేయించి సమర్పించాలన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా చూడాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక


## పోలీస్ సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ

- పారదర్శకంగా కౌన్సిలింగ్.
- సిబ్బంది ఆరోగ్యం, సేవలు, పనితీరు కు ప్రాధాన్యం ఇస్తూ బదిలీ.
- వత్తిడి, సమస్యలను అధిగమించి పని చేయాలి.
- వివాదాలకు తావులేకుండా చట్టపరిధిలో పని చేయాలి.
- ప్రజలకు పోలీస్ సేవలు అందించడంలో సమర్థవంతంగా పని చేయాలి.
- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.



**సూర్యాపేట**
జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తున్న 77 మంది హెడ్ కానిస్టేబుళ్ల కు, 25 మంది కానిస్టేబుళ్లకు పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు. వివాదాలకు తావులేకుండా ఒత్తిడిని సమస్యలను అధిగమిస్తూ ప్రజలకు పోలీసు సేవలు అందించడంలో చట్ట పరిధిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు.
సూర్యాపేట జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల నందు పని చేస్తూ అయా పోలీస్ స్టేషన్ ల నందు సర్వీసు కాలం పూర్తి చేసుకున్న 77 మంది హెడ్ కానిస్టేబుళ్లకు, 25 మంది కానిస్టేబుళ్లకు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు మాట్లాడుతూ కోరుకున్న చోటుకు పోస్టింగ్ ఇచ్చాం, అనుభవాన్ని ఉపయోగించి పోలీసు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు పని చేస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన అనుభవం ఉన్నదని, కష్టమైన పరిస్థితుల్లో కూడా ఉద్యోగం నిర్వహించి ఈ స్థాయికి వచ్చారు అన్నారు, మీ యొక్క పూర్తిస్థాయి అనుభవాన్ని ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌజ్ అధికారి గారికి, జూనియర్స్ కు, తోటి సిబ్బందికి పనిలో కలుపుకుని కష్ట పడి పని చేస్తూ ఆదర్శంగా ఉండాలని తెలిపినారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యం, మెళకువలు చూపాలి, కొత్త చట్టాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ స్టేషన్ ఇంఛార్జి అధికారిగా పోలీస్ స్టేషన్ లో అన్ని విధులను, పనులను పర్యవేక్షణ చేయాలి. సమస్యలు, ఫిర్యాదులను పై అధికారుల దృష్టిలో పెట్టాలి. అధికారులతో మంచి సమన్వయం కలిగి ఉండాలి అన్నారు. హెడ్ కానిస్టేబుల్ బాధ్యతగా ఉండకపోతే స్టేషన్ లో ఉన్న క్రింది స్థాయి సిబ్బంది పనిలో నైపుణ్యం సాధించలేరు అన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే సాంఘిక కార్యకలాపాలు గుర్తించి నిరోధించడంలో కృషి చేయాలని సూచించారు. మంచి ఆహార అలవాట్లు కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, సమయం దొరికినప్పుడు వ్యాయామం చేయడం, యోగ చేయడం లాంటి చేయాలి అన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు, విధులు నిర్వర్తించే చోటే నివాసం ఉండాలని అన్నారు. అంచనాలకు మించి పని చేయాలని అన్నారు. పిర్యాదుదారుల పట్ల మర్యాద ప్రవర్తించాలి, బరోసా కల్పిస్తూ వేగంగా స్పందించాలని సూచించారు. సామాజిక అంశాలు రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాలు, డ్రగ్స్ గంజాయి నిర్మూలన, అసాంఘిక చర్యల నిర్మూలన పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. చట్టప్రకారం పని చేయండి. నేరాలు, తప్పులు చేసేవారి పట్ల, ప్రజలను ఇబ్బంది పెట్టే వారి పట్ల. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు అన్నారు. ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు ఎస్ఐ రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ సబితా రాణీ, సీసీ సందీప్, సిబ్బంది ఉన్నారు.

## బంధువుల ఇళ్లల్లో ఏసీబీ అధికారుల సోదాలు



**ప్రజాహోరు తుంగతుర్తి**
సస్పెన్షన్ లో ఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావు తుంగతుర్తి లోని బంధువుల ఇళ్లల్లో బుధవారం ఏసీబీ అధికారుల సోదాలు..
బంధువుల ఇళ్లకు తాళాలు వేసి ఉండడంతో కొద్దిసేపు వేచి ఉన్న అధికారులు.
భుజంగరావుపై అక్రమ ఆస్తులు కలిగి ఉన్నాయని ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు 15 చోట్ల ఆయన బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లల్లో సోదాలు.
ప్రస్తుతం భుజంగరావు ఫోన్ టాపింగ్ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ సస్పెన్షన్ కు గురయ్యారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

- ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వేబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వీటిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వర్షాకాల ముందస్తు చర్యలు, శానిటేషన్, త్రాగునీరు, ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తదితర అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సభలకు మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని, ఇందుకు సంబంధించిన సిబ్బంది వివరాలను తక్షణమే సమర్పించాలని ఆదేశించారు. ఎండాకాలం తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్రామ సభలను ఉదయమే నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సభలు జరిగే చోట తాగునీరు వంటి అన్ని కనీస మౌలిక వసతులు కల్పించాలని, షెడ్యూల్ వివరాలను గ్రామాల్లో ముందే చాటింపు వేయించి ప్రజలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

**ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన**
ఈ వర్షాకాలంలో జిల్లాలో సాధారణం కంటే కొంత తక్కువ వర్షపాతం నమోదయ్యే ఆస్కారం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం ఎక్కువగా పండుతుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతులను క్రాప్ డైవర్షన్ వైపు ప్రోత్సహించాలన్నారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు గ్రామ సభల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.
ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై క్షేత్రస్థాయిలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తారని తెలిపారు.
జూలై 31న ఓటరు ముసాయిదా (డ్రాఫ్ట్) జాబితా ప్రచురణ జరుగుతుందని, అనంతరం అభ్యంతరాల స్వీకరణ, నోటీసుల జారీ ఉంటుందని వివరించారు.
అక్టోబర్ 1వ తేదీన ఓటర్ల తుది జాబితాను (ఫైనల్ పబ్లికేషన్) విడుదల చేస్తారని పేర్కొన్నారు. 2002 నాటి జాబితా ప్రకారం కొత్త ఇంటెన్సివ్ జాబితాను తయారు చేయడం జరుగుతుందన్నారు. జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను ఎలిమినేషన్ ఫామ్‌లో నమోదు చేసి, నిర్ధారించుకుని బీఎల్ఓలకు అందించాలన్నారు. 2002 ఓటరు జాబితాలో పేరు లేని వారు తమ తల్లిదండ్రుల వివరాలను ఫామ్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని, ఒకవేళ తల్లిదండ్రుల పేరు కూడా లేకపోతే ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

**వర్షాకాల ముందస్తు చర్యలు చేపట్టాలి**
వర్షాకాలం ముంచుకొస్తున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో వరదలకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను ముందే గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున గ్రామాల్లో శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలని, ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, మ్యాజిక్ సోక్ పిట్స్, జల సంరక్షణ, వన సంరక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.
బడి బాటపై ప్రత్యేక చర్చ నిర్వహించాలి
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు చేపట్టిన 'బడి బాట' కార్యక్రమంపై గ్రామ సభల్లో ప్రత్యేకంగా చర్చించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లోని పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు చొరవ చూపి తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.
కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, జడ్పీ సీఈఓ శిరీష, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, ఇఇ మిషన్ భగీరథ అరుణాకర్ రెడ్డి, డిఇఓ అశోక్, డిఐఇఓ సులోచన, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై బీజేపీ దాడి

- సర్ పేరుతో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు బీజేపీ కుట్ర.....
- బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమం.....
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి....



సిపిఐ ( ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్

**సూర్యాపేట :**
రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు కాపాడుకోవాలని, సర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక ధ్రువీకరణ) పేరుతో మైనారిటీలు, దళితులు, ఆదివాసీల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ఆరోపించారు. బుధ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బ్యాంక్ ఎట్ హాల్ రెండు రోజులపాటు జరిగే సిపిఐ ( ఎం )పార్టీ సూర్యాపేట జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించి, మాట్లాడుతూధ్రువీకరణ పత్రాల లేమి కారణంగా పేద ప్రజలు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రజాస్వామ్య విధానానికి బదులుగా ప్రభుత్వమే ఓటర్లను ఎంపిక చేసే పరిస్థితికి దేశాన్ని నెట్టివేస్తోందన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతుందని ఆరోపించారు. ఇప్పటికే యుద్ధాల మూలంగా ప్రజలపై బారాలు పడి ఇబ్బంది పడుతున్న ప్రజలపై మునిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఇంధన ఆయిల్ ధరలు పెంచడం సమంజసం కాదన్నారు. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ఎలాంటి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచమని చెప్పి రోజు విడిచి రోజు పెంచడంలో అర్థం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు 2500, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000, గ్యాస్ సబ్సిడీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వంటి హామీలు అటకెక్కించారని విమర్శించారు.

**రైతు డిస్కం ను ఉపసంహరించుకోవాలి.**
రైతుల పొలాల్లో విద్యుత్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం రైతు డిస్కంను తీసుకొచ్చిందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు డిస్కం ద్వారా రైతులు, పేద ప్రజలకు అందుతున్న విద్యుత్ సబ్సిడీలను ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందుగానే అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్ల సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేసి బ్యాంకు రుణాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడు లుగా విభజించి కార్మికులకు నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పూనుకుంటుందని విమర్శించారు. దీని మూలంగా దేశంలోని కోట్లాదిమంది కార్మికులు తమ హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వీబిజీరాంజి పేరుతో నూతన బిల్లును తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ బిల్లు అమలు అయితే కోట్లాదిమంది ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం వల్ల అనేక కుటుంబాలలో వెలుగులు ప్రసరిల్లాయని అన్నారు. రెండు పూటలా ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. వడదెబ్బ బాధితులకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు చెల్లించాలన్నారు.
ఈ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ శాఖ కార్యదర్శిలు, సిపిఎం మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యుత్ డిస్కమ్‌ను మూడు ముక్కలు

**ఆదాయ డిస్కమ్‌లను ప్రైవేట్‌కు అప్పగించే కుట్ర**

**బిఆర్ఎస్ సమావేశంలో**

**మాజీమంత్రి వేముల ఆరోపణలు**

**నిజామాబాద్,** : విద్యుత్ డిస్కమ్‌ను మూడు ముక్కలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న కొత్త విధానం వెనుక వేల కోట్ల కుంభకోణం దాగి ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఫ్యాక్టరీలు, కమర్షియల్, గృహ అవసరాల సంబంధించి ఆదాయం వచ్చే డిస్కమ్‌లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి వేల కోట్లు దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పథకం వేసిందని ఆరోపించారు. ఆదాయం లేని, బిల్లులు రాని రైతు వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ, లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లను కలిపి 'రైతు డిస్కాం'గా మారుస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, సర్ అవగాహన, బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ.. గతంలో కమర్షియల్, ఇండస్ట్రియల్ విభాగాల నుండి వచ్చే ఆదాయంలో నుండి ఏటా రూ.10 వేల కోట్లు ఉచిత వ్యవసాయ విద్యుత్ కోసం వాడేవారమని, ఇప్పుడు లాభాలు వచ్చేవి ప్రైవేటుకు ఇచ్చి, కరెంట్ డిపార్ట్‌మెంట్‌పై ఉన్న రూ.35,000 కోట్ల బాకీని రైతు డిస్కాంపై నెడుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల భవిష్యత్తులో రైతులకు ఉచిత కరెంట్ అందకుండా చేసి, వ్యవసాయ రంగాన్ని నిలువునా ముంచేసేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని, ఈ వేల కోట్ల కుంభకోణాన్ని ప్రజలందరికీ వివరించి కాంగ్రెస్ గుట్టు రట్టు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధిని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాశనం చేస్తున్నాయని, ప్రజల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పార్టీ తన సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. గతంలో బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ చైర్మన్‌గా ఉన్న సమయంలో నిజామాబాద్ జిల్లా ప్రజల అవసరాల కోసం మెయిన్ రోడ్డుపై, రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఇరిగేషన్ ఎస్ఈ ఆఫీస్ స్థలాన్ని కొత్త బస్టాండ్ నిర్మాణం కోసం ఎంపిక చేసి ఆనాడు ఆర్టీసీ బోర్డు మీటింగ్‌లో రూ. 20 కోట్ల నిధులతో అత్యాధునిక బస్టాండ్ నిర్మించాలని ప్రతిపాదనలు కూడా ఆమోదించారు. కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, కోట్ల రూపాయల విలువైన ఆ బస్టాండ్ స్థలాన్ని ప్రజల అవసరాలకు కాకుండా, వారి సొంత కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కోసం, కమర్షియల్ కాంప్లెక్స్ (షాపింగ్ మాల్స్) నిర్మించి కిరాయిల ద్వారా డబ్బులు సంపాదించుకోవడానికి కేటాయించు కోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడే పవన్ కళ్యాణ్ ఇక్కడ సభలు పెడుతా అనడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే బాధపడి 11 రోజులు అన్నం తినని పవన్ కళ్యాణ్ ఇవాళ మన గడ్డపైకొచ్చి పునర్నిర్మాణం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వీజీ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డి, హన్మంత్ షిండే, జాజాల సురేందర్, నియోజకవర్గ ఇంచార్జ్ రవీందర్ సింగ్, మాజీ మేయర్ నీతు కిరణ్, నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సిర్ప రాజు, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్ ఠాకూర్, నవీద్ ఇక్బల్, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైజీరియా యువతకు శిక్షణ

**రాష్ట్ర విత్తన రంగం ఉపకరిస్తుందన్న తుమ్మల**

**హైదరాబాద్,** : తెలంగాణ రాష్ట్ర విత్తన రంగ విశిష్ట అనుభవం, సాధించిన ప్రగతి నైజీరియా దేశపు యువతకు ఎంతగానో ఉపయోగపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. శామీర్‌పేట్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ విత్తన శిక్షణ ముగింపు కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నైజీరియాలోని టరాబా రాష్ట్రానికి చెందిన యువతకు వారు శిక్షణా సర్టిఫికెట్లను అందజేశారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఈ శిక్షణలో భాగంగా నైజీరియా యువతకు విత్తన ఉత్పత్తి, హైబ్రిడ్ సీడ్ టెక్నాలజీ వంటి కీలకమైన అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయం, విత్తన రంగాల్లో తెలంగాణ, రాబా రాష్ట్రాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేవలం శిక్షణకే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో రైతులకు శిక్షణ ఇవ్వడం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయడం వంటి రంగాలలో కూడా పరస్పర సహకారాన్ని విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఇందులో భాగంగానే తెలంగాణ?టరాబా రాష్ట్రాల మధ్య 'స్టర్ స్టేట్'ఒప్పందంపై ప్రాథమిక చర్చలు జరిగాయని వివరించారు. ప్రస్తుతం తెలంగాణ విత్తన రంగం సాధించిన ప్రగతితో యావత్ భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇక్కడి అంతర్జాతీయ స్థాయి శిక్షణ ద్వారా నైజీరియా యువత ఎంతో విలువైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకున్నారని అభినందించారు.

## రైతు ప్రభుత్వం అంటూ మోసం

**ధాన్యం కొనకుండా రైతులకు దగా**

**జనగామ,** : రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్.. రైతులు కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ సర్పంచుల ఫోరం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, బచ్చన్నపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎండీ ఫిరోజ్ ఆరోపించారు. బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రెండు నెలలు గడుస్తున్నప్పటికి ఇంతవరకు ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మిల్లర్లకు తరలించకపోవడం దారుణమన్నారు. ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలు, కల్లాల్లో ధాన్యం రాశులు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉన్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగం ధాన్యం అమ్ముకోలేక అల్లాడుతుంటే, వారి బాధలను తీర్చాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా పెత్తందారుల విగ్రహాల ఓపెనింగ్‌కు వెళ్లడం సిగ్గుచేటన్నారు. అన్నదాతల కష్టాల కంటే సీఎంకు అవే ఎక్కువయ్యాయా అని నిలదీశారు. మరో వైపు వర్షాకాలం ముంచుకొస్తుండటంతో కల్లాల్లోని ధాన్యం ఎక్కడ తడిసి ముద్దవుతుందోనని రైతులు రాత్రి పగలు కంటిమీద కునుకు లేకుండా కాపలా కాస్తున్నారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి కన్నెర్ర జేస్తే రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని, తక్షణమే ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**పేదలకు ఎంతో మేలు చేస్తున్నందన్న గుత్తా**

**నల్లగొండ,** నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం కొండభీమనపల్లిలో ఎం.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నారై మునుకుంట్ల తిరుమల్ రెడ్డి, కొండ భీమనపల్లి మాజీ సర్పంచ్ విద్యావతి వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తో కలిసి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండభీమనపల్లిలోని సర్వసమ్మ ఫంక్షన్ హాల్ లో ఎం.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ వారి సహకారంతో పది రోజులపాటు నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో మొబైల్ సర్జికల్ వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం, కంటి పరీక్షల కోసం వచ్చిన వారికి పది రోజుల పాటు భోజన వసతి కూడా కల్పించడం అభినందనీయమన్నారు. ఎన్నారైలు తమ స్వగ్రామాలలో ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఇంత పెద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సేవ చేయడం సంతోషకరమైన విషయం అన్నారు. అనంతరం కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలను చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల మీదుగా అందజేశారు. వైద్య శిబిరాన్ని డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సందర్శించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో సెలూన్ షాప్ దగ్ధం

**నల్లగొండ, ప్రజాపోరు** :విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సెలూన్ షాప్ దగ్ధమైన సంఘటన తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన కదునూరి హరీశ్ గ్రామ ఎక్స్ రోడ్ వద్ద సెలూన్ షాప్ నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో

## ఫోన్ టాపింగ్ కేసు

**తీగల, లంకల దీపక్‌రెడ్డిలో సిట్ నోటీసులు**

**హైదరాబాద్,** :

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డికి సిట్. నోటీసుల ఇచ్చింది. ఈ కేసుకి సంబంధించి విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది సిట్. ఈమేరకు దీపక్ రెడ్డికి ఫోన్ కాల్ చేశారు సిట్ అధికారులు. విచారణకు ఎప్పుడొస్తారో చెప్పాలంటూ ఫోన్ కాల్ అడిగారు అధికారులు. ప్రశిక్షణ తరగతులు జరుగుతున్న క్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు అడిగి చెబుతానని బదులిచ్చారు దీపక్ రెడ్డి

రెండు మూడు రోజుల్లో దీపక్ రెడ్డి సిట్ ముందు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. బండి సంజయ్ పాదయాత్ర, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కిషన్ రెడ్డి దగ్గర పని చేశారు దీపక్ రెడ్డి. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గా పోటీ చేశారు లంకల దీపక్ రెడ్డి. జూన్ 4 ఉదయం 11 గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విచారణకు హాజరుకావాలంటూ తీగల కృష్ణారెడ్డికి నోటీసులు జారీ చేసింది సిట్. 2014-18 మధ్య మహేశ్వరం ఎమ్మెల్యేగా ఉన్నారు తీగల కృష్ణారెడ్డి.

## 5 నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్, ప్రజాపోరు:** టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి బోర్డు షెడ్యూల్ విడిదుల చేసింది. అందులో భాగంగా సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుంచి జూన్ 12 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలకు 31 వేల 542 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొత్తం 93 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు జరుగుతాయి. ఫస్ట్ లాంగ్వేజ్, సైన్స్

సబ్జెక్టులకు టైమింగ్స్ వేరే ఉన్నాయి. ఫస్ట్ లాంగ్వేజ్ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు ఉంటుంది. సైన్స్ ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ గా రెండు పేపర్లు ఉండటంతో.. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు ఉంటుంది. ఫిజిక్స్, బయాలజీ ఒక్కో పేపర్ ఒక్కో రోజు ఉంటుంది. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను విడుదల చేశారు. డిపార్ట్ మెంట్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా డైరెక్టర్ తెలిపారు. లేదంటే స్కూల్ హెడ్ మాస్టర్ నుంచి కూడా హాల్ టికెట్లు పొందవచ్చునని తెలిపారు.

## సిఐ చినమల్లయ్యను సస్పెండ్ చేసిన ఐజి

**పల్నాడు,** : అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న సీఐ చిన్న మల్లయ్యను ఉద్యోగం నుంచి పోలీసుశాఖ డిస్మిస్ చేసింది. శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. తనపై అత్యాచారం చేశాడని సీఐ చిన్న మల్లయ్యపై ఓ మహిళ ఏప్రిల్ 29న వినుకొండలో ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదైంది. అప్పటి నుంచి సీఐ చిన్నమల్లయ్య అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా.. హైకోర్టు దానిని కొట్టివేసింది. దీంతో సుప్రీంకోర్టును ఆశ్రయించిన సీఐకి.. అక్కడ కూడా చుక్కెదురైంది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## తెలంగా ఇన్ సర్వీస్ టీచర్లకు శుభవార్త

**వారి కోసం ప్రత్యేక టెట్ నిర్వహణ**

**హైదరాబాద్** : తెలంగాణలో సర్వీస్‌లో ఉన్న టీచర్లకు గుడ్‌న్యూస్! ఇకపై ఇన్ సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏటా రెండు సాధారణ టెట్‌లకు అదనంగా మరో రెండు ప్రత్యేక టెట్‌లు నిర్వహించనున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్యేక టెట్‌ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సూచించారు. గతేడాది సాధారణ టెట్ లో భాగంగానే ఇన్‌సర్వీస్ టీచర్లకూ ఈ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ఏడాదికి రెండుసార్లు ప్రత్యేక టెట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడంపై టీఎస్ యూటీఎఫ్ హర్షం వ్యక్తం చేసింది. ప్రత్యేక టెట్ నిర్వహించాలని తమతో పాటు పలు సంఘాలు ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో మాత్రం కొన్ని సంఘాల పేర్లు మాత్రమే పేర్కొనడం భావ్యం కాదని టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు చావ రవి, ఎ వెంకట్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆంధ్రావాళ్లదే అసలైన ప్రాంతీయ వాదం

**మీరు బలవంతంగా కలుపుకుంటే**

**విడిపోవాలనుకున్నాం**

**పవన్ వ్యాఖ్యలపై మాజీమంత్రి సింగిరెడ్డి విమర్శలు**

**హైదరాబాద్**

ఆంధ్రరాష్ట్ర పునాదులపై ఏర్పడిందే అసలైన ప్రాంతీయ వాదం అని, ప్రాంతీయవాదం ఉగ్రవాదం అయితే మీరే ఉగ్రవాదులు అవుతారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ వాదంపై అక్కసు వెళ్లగక్కిన నేపథ్యంలో నిరంజన్ రెడ్డి స్పందించారు. తెలంగాణ పౌర సమాజాన్ని కించపరిచేలా మాట్లాడిన పవన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాచరికపు పాలన పోయి తెలంగాణ దేశంలో విలీనం కావాలని పోరాటం చేసిన జాతీయ వాదులు మా తెలంగాణ ప్రజలు అని గుర్తు చేశారు. మమ్మల్ని బలవంతంగా ఆంధ్రా ప్రాంతంతో విలీనం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నాడు మీ దుర్మార్గాల నుంచి విడిపోవాలని పోరాడారు తప్ప తెలంగాణ ప్రజలు ప్రాంతీయవాదులు కాదని స్పష్టం

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co